దళారులను నమ్మి మోసపోవద్దు

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 5 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని కొండపాక మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్ అన్నారు. మంగళవారం కుకునూరుపల్లి మండలంలోని మంగోల్, లకుడారం, తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ పలు పార్టీల నాయకులతో కలిసి ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు.

చేర్యాల : కడవేర్గులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణగౌడ్

ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

చేర్యాల, నవంబర్ 5 : గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు వెంటనే కొనుగోలు ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో డిమాండ్ చేశారు. మండలంలోని కమలాయపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఎం నాయకులు సందర్శించి, రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకట్‌మావో మాట్లాడుతూ అధికారులు నామమాత్రంగా కేంద్రాలను ప్రారంభించి తూకాలు ప్రారంభించకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం అమ్ముకుంటూ నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోలు ప్రా రంభించాలని లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి గురికాకతప్పదన్నారు. కార్యక్రమంలో నాయకులు గొర్రె శ్రీనివాస్, బట్టు నర్సయ్య, శనిగరం తిరుపతి, మల్లేశం, ఎల్లయ్య, ఐలయ్య, ఐలేని, శ్రీనివాస్, భిక్షపతి పాల్గొన్నారు.

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చేర్యాల, నవంబర్ 5 : పీఏసీఎస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణగౌడ్ కోరారు. మండంలోని దానంపల్లి, దొమ్మాట, గుర్జకుంట, కడవేర్గు గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాలను చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు కొమ్ము రవి, బత్తిని నర్సింహులు, బోడిగం జ్యోతిమహిపాల్‌రెడ్డి, ఉడుముల బాల్‌రెడ్డి, కొమ్ముల బాలనర్సయ్య, తాళ్లపల్లి నర్సయ్య, ఏఈవోలు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

చిన్నకోడూర్, నవంబర్ 5 : ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలమైందని గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు ఆరోపించారు. చిన్నకోడూరు మండలం చెర్ల అంకిరెడ్డిపల్లి గ్రామంలోని గంగాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్కెట్ యార్డ్ లోనే ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు ఉమేష్ చంద్ర, బీఆర్ఎస్ నాయకులు రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పరశురాములు, సొసైటీ సీఈవో నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, నవంబర్ 5 : సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ కోరారు. మండలంలోని ముత్తన్నపేట గ్రామంలోని మణికంఠపత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. మార్కెట్ కార్యదర్శి వెంకటయ్య, డైరెక్టర్లు నర్సయ్య, మానిక, అధికారులు పాల్గొన్నారు.

కొండపాక(కుకునూరుపల్లి) : మంగోల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గజ్వేల్, నవంబర్ 5 : మండల పరిధిలోని కొల్గూర్ గ్రామానికి చెందిన నీరుడి హంసవ్వకు రూ.13,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతిస్వామి అందజేశారు. సీఎంఆర్ఎఫ్ ఆపదలో ఆదుకుంటుందని తెలిపారు. నాయకులు గొల్లస్వామి, గ్రామ బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు నరేశ్, పురం ఆంజనేయులు, నారంగౌడ్, సురేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న గొడుగు జ్యోతిస్వామి

భూసార పరీక్ష నమూనాల సేకరణ

చిన్నకోడూర్, నవంబర్ 5 : భూసార పరీక్షలతో నేలలో లభ్యమయ్యే పోషకాలు, ఏదైనా సమస్యలను తెలుసుకోవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక తెలిపారు. చిన్నకోడూరు మండలంలో రామునిపట్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భూసార పరీక్ష నమూనా సేకరణకు సంబంధించి స్థాయిలో పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌హెచ్‌సీ 2024లో మండలానికి 5882 మట్టి నమూనాలు తీసి సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌కు పంపామన్నారు. రిపోర్టు ప్రకారం హెల్త్ కార్డులు జారీ చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో భూసారం నమూనా ఏ విధంగా సేకరించాలో రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి జయంత్, వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్మల, శివ, ప్రశాంత్, అశోక్ రైతులు పాల్గొన్నారు.

రామునిపట్లలో భూసార పరీక్షలు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

'మల్లన్న' ఆలయానికి విరాళాలు

చేర్యాల, నవంబర్ 5 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలో కొనసాగే అన్నప్రసాద వితరణశాలకు సిద్దిపేట పట్టణానికి చెందిన చింతల చంద్రహాస్‌మాధవి దంపతులు మంగళవారం విరాళం అందజేశారు. రూ.1,00,116, నిత్య అన్నదాన దాత ల పథకంలో రూ.10,116, శాశ్వత కల్యాణ పథకానికి రూ.5,016, శాశ్వత పూజ దాతల పథకంలో రూ.1116 దేవాలయానికి విరాళంగా అందజేశారు.మల్లన్న క్షేత్రంలో దాతల సహకారంతో నిర్మించే వంద గదుల సత్రంలో తమవంతుగా రెండు సత్రాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ ప్రధానార్చకు డు మహాదేవుని మల్లికార్జున్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, అర్చకులు మనోహర్ పాల్గొన్నారు.

మల్లన్న ఆలయానికి విరాళం అందజేస్తున్న చంద్రహాస్ దంపతులు

టాలెంట్ టెస్టులు ప్రతిభకు దోహదం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), నవంబర్ 5 : విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తియ్యడానికి టాలెంట్ టెస్టులు ఎంతో దోహదం చేస్తాయని అక్బర్‌పేట-భూంపల్లి మండల ఎంఈవో అంజయ్య అన్నారు. మంగళవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల వనరుల కేంద్రంలో జన విజ్ఞాన వేధిక జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ.సాదత్ అలీ ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్టు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో అంజయ్య మాట్లాడుతూ ఈ నెల 7న పాఠశాల, 21న జిల్లా, 28న రాష్ట్ర స్థాయిల్లో విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు యాదగిరి, ప్రవీణ్, రాజు, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టు గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎంఈవో అంజయ్య

కమర్షియల్ పైలెట్‌గా యశస్విని ఎంపిక

పైలెట్ శిక్షణలో యశస్విని

గజ్వేల్, నవంబర్ 5: మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన వేముల మురళి, వసుంధర దంపతుల కూతురు యశస్విని ఇండిగో ఎయిల్ లైన్స్ కమర్షియల్ పైలట్‌గా ఎంపికయ్యారు. మహారాష్ట్రలోని పూణెలో పైలెట్‌గా శిక్షణ తీసుకొని ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో రాత, మౌలిక దశల్లోని ఇంటర్వ్యూలను విజయవంతంగా ముగించడంతో కమర్షియల్ పైలెట్ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు. తండ్రి మురళీ రామాయంపేటలో ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్‌గా, తల్లి వసుంధర కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు.

ఉద్యోగులకు బదిలీ సహజం

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 5 : ఉద్యోగులకు బదిలీ సహజమని మద్దూరు మండల విద్యాధికారి వరదరాజు అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలోని వల్లంపట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు బదిలీ నేపథ్యంలో పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో వరదరాజు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమని, మనం ఎక్కడ సేవలందించినా విద్యార్థుల సమగ్ర వికాసానికి పాడు పడాలన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు బి.బాల్‌రెడ్డి, ఎ. రాంరెడ్డి, ఎం.భాస్కర్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి ఘనంగా సన్మానించడంతో మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో టి. ఫాతిమా రాణి, మాజీ సర్పంచ్ ఆలేటి రజితయాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న ఉపాధ్యాయ బృందం

సర్పంచ్‌ల డిమాండ్లను పరిష్కరించాలి

రాయపోల్, నవంబర్ 5 : గ్రామాల్లో ప్రజలకు గత ఐదేండ్లు సేవలు అందించిన సర్పంచ్‌లకు చెల్లించాల్సి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఆందోళన చేపట్టిన సర్పంచ్‌లను అరెస్ట్‌లు చేసి వారి హక్కులను ప్రభుత్వ కాలరాసిందని రాయపోల్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు వెంకట్ నర్సింహ్మారెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. సర్పంచ్‌లను అరెస్ట్‌ను చేయడం తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఇది చూసి జీర్ణించుకోలేని ప్రభుత్వం సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి అక్రమంగా అరెస్ట్‌లు చేయాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని లేని పక్షంలో సర్పంచ్‌ల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

తిరుమలాపూర్‌లో కిడ్నాప్ కలకలం

రాయపోల్, నవంబర్ 5 : సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం తిరుమలాపూర్‌లో చిన్నారి కిడ్నాప్ కలకలం సృష్టి ంచింది. గ్రామస్తులు, బాలిక తల్లిదండ్రుల వివరాల ప్రకారం.. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బాలిక గ్రామ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నది. సోమవారం బాలిక 11 గంటల సమయంలో స్నే హితురాలి ఇంటికి నోట్‌బుక్ కోసం వెళ్లగా, కారులో వచ్చిన దుండగులు చాక్లెట్ ఇస్తామని నమ్మబలికారు. వద్దని బాలిక వారించినా కారులోంచి దిగిన ఒక దుండగుడు బాలికను కారులో ఎక్కించుకొని వివిధ ప్రాంతాలను తిప్పారు. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో తిరుమలాపూర్ గ్రామ సమీపంలో బాలికని విడిచి వెళ్లారు. బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, గ్రామంలోని సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా మంగళవారం దర్యాప్తు చేపట్టారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

సిద్దిపేట కలెక్టరేట్, నవంబర్ 5 : ప్రభుత్వ ఉద్యోగులకు మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా పీఆర్సీని వెంటనే అమలు చేసి, పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఏకకాలంలో చెల్లించాలని ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్ ఏవోకి వినతిప త్రం అందజేశారు. కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 5 : ఎర్ర జెండాతోనే ఏదైనా సాధ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం కొండపాక మండలంలోని దుద్దెడలో సీపీఎం పార్టీ మూడో మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు పర్చడంలో విఫలమైందన్నారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ప్రజలు ఐక్యమత్యంతో రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అమ్ముల బాలనర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాళ్లబండి శశిధర్, బండకింది అరుణ్‌కుమార్, చొప్పరి రవికుమార్, కనకచారి, నాగరాజు, తాటోజు రవీంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

రసూలాబాద్‌లోని డీటీసీపీ లేఅవుట్‌ను రద్దు చేయాలి

కొమురవెల్లి, నవంబర్ 5 : మండలంలోని రసూలాబాద్ శివారులోని సర్వే నెంబర్ 258లోని డీటీసీపీ లేఅవుట్‌ను రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. మంగళవారం రసూలాబాద్ లోని డీటీసీపీ లేఅవుట్‌ను సీపీఎం బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ లేఅవుట్‌కు పర్మిషన్ ఇచ్చిన స్థలంలో కేవలం మూడు ఫీట్ల లోతులో నీళ్లు ఉన్నాయని, గుగ్గిలకుంట చెరువు మత్తడి కూడా ఈ డీటీసీపీ లే అవుట్ పై నుంచే పోతుందన్నారు. డీటీసీపీ, ఇరిగేషన్ అధికారులు తప్పుడు పద్ధతిలో సర్వేచేశారని ఆరోపించారు. వెంటనే మరోసారి సర్వేచేసి డీటీసీపీ లే అవుట్‌ను రద్దు చేయాలని లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సీపీఎం నాయకులు తాడూరి రవీందర్, తేలు ఇస్తారి, బక్కెల్లి బాలకిషన్, కానుకుల రాజు, సున్నం యాదగిరి, కర్రోళ్ల ఎల్ల య్య తదితరులు పాల్గొన్నారు.

రసూలాబాద్‌లో డీటీసీపీ లే అవుట్‌ను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

రాష్ట్ర స్థాయి పోటీలకు తీగుల్ విద్యార్థుల ఎంపిక

జగదేవపూర్, నవంబర్ 5 : మండలంలోని తీగుల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్ 17 విభాగంలో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ ఎం అనసూయ, ఫిజికల్ డైరెక్టర్ రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడారు. సంగారెడ్డిలో జరిగిన పోటీల్లో భాగంగా పాఠశాలకు చెందిన విద్యార్థినులు వంకవెన్నెల, బీడ స్రవంతి, పావని, సౌమ్య ఎంపికైనట్లు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆటో,బైక్ ఢీకొని ఒకరి మృతి

జగదేవపూర్,నవంబర్ 5 : బైకును ఆటో ఢీకొన్న ఘటనలో ద్విచక్రవాహనదారుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామానికి కొంతం అశోక్ తండ్రి నర్సింహులు (42) వ్యవసాయ వస్తువుల కొనుగోలుకు జగదేవపూర్‌కు వచ్చి తిరిగి గ్రామానికి వెళ్లేక్రమంలో పెట్రోల్ కోసం బంక్‌లోకి వెళ్లే క్రమంలో ప్రజ్ఞాపూర్ వైపు నుంచి వచ్చిన అటో బలంగా ఢీకొన్నది. బైక్‌పై ఉన్న అశోక్ అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటోడ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వాహనదారులకు జరిమానా

సిద్దిపేట టౌన్, నవంబర్ 5 : మద్యం తాగి వాహనాలు నడిపిన మందు బాబులకు సిద్దిపేట న్యాయస్థానం మంగళవారం జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది.సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం.. ట్రాఫిక్ సర్కిల్ పరిధిలోని నర్సాపూర్, ఎంపీడీవో చౌరస్తాలతో పాటుగా రాజీవ్‌రహదారిపై పోలీస్ సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాల తనిఖీలను నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 13 మంది మందు బాబులను పట్టుకున్నామని, ఈ మేరకు సిద్దిపేట స్పెషల్ సెకెండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరు పరిచామన్నారు. విచారణ జరిపిన న్యాయమూర్తి రూ. 19 వేల జరిమానా విధించారని వివరించారు.

వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణ

సిద్దిపేట, నవంబర్ 5 : వ్యాధి నిరోధక టీకాలపై జిల్లాలోని వైద్య అధికారులు సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మంగళవారం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ తెలిపారు. ప్రతి బుధవారం, శనివారం వైద్యాధికారులు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు నారాయణరావు, రేవతి, శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల అతిక్రమిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

సిద్దిపేట, నవంబర్ 5 : నూతన గృహ నిర్మాణాలు చేసుకునేవారు టౌన్ ప్లానింగ్ నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. సిద్దిపేట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లోని చైతన్యపురి కాలనీలో రోడ్డు ఆక్రమణ చేశారని ఫిర్యాదు మేరకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది రోడ్డుకు అడ్డంగా పాతిన కడీలను తొలిగించారు. ఎవరైనా రోడ్లు ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. పట్టణంలోని 33వ వార్డులో పర్యటించారు. మురుగు కాల్వలో సిల్ట్‌ను తొలిగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. వార్డులో పర్యటిస్తున్న సందర్భంగా పలు గృహ యజమానులు మిషన్ భగీరథ నల్లాలకు మోటర్లు బిగించడం చూసి వెంటనే వాటిని సీజ్ చేశారు. 18వ వార్డులో యూజీడీ సమస్య ఉందన్న ఫిర్యాదు మేరకు వార్డులో పర్యటించి వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని ఏఈ పృథ్వీకి తెలిపారు. నర్సాపూర్ రస్తాలో చికెన్ సెంటర్ వారు అనుమతి లేకుండానే యూజీడీ కనెక్షన్ కలుపుకోవడం ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నడంతో రూ. ఐదు వేల జరిమానా, శ్రీరామ దవాఖాన వారు వ్యర్థాలను బయట వేయడం గమనించి వారికి రూ. ఐదు వేల జరిమానా విధించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో టిఫిన్ సెంటర్లు, హోటల్లు, ఇతర వాణిజ్య వ్యాపారులతో రోడ్డు ఆక్రమణ నియంత్రణ చర్యలకు సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డీఈ ప్రేరణ, టీపీవో దేవరాజు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మాధవి, వనిత, ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

ఇంటర్ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించాలి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 5 : ఇంటర్మీడియట్ విద్యార్థులు సకాలంలో పరీక్ష ఫీజులు చెల్లించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి(డీఐఈవో)రవీందర్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 26 వరకు గడువును నిర్దేశించినట్లు చెప్పారు. ప్రథమ సంవత్సరం ఆర్ట్స్ అండ్ సైన్స్, ద్వితీయ సంవత్సరం ఆర్ట్స్ విద్యార్థులు రూ. 520, ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులు, ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు రూ.750 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రూ.100 ఫైన్‌తో డిసెంబర్ 4 వరకు, రూ 500ల ఫైన్‌తో డిసెంబర్ 11 వరకు, రూ. వెయ్యి ఫైన్‌తో డిసెంబర్ 18 వరకు, రూ. 2000 ఫైన్‌తో డిసెంబర్ 27 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉన్నట్లు చెప్పారు. విద్యార్థులంతా సకాలంలో ఫీజు చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.

నామ మాత్రంగా సీసీఐ పత్తి కొనుగోళ్లు

బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి

హుస్నాబాద్‌రూరల్, నవంబర్ 5 : సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు నామమాత్రంగానే జరుగుతున్నదని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పోతారం(ఎస్) గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేం ద్రాన్ని ఆయన పరిశీలించారు. తేమ పేరుతో సీసీఐ అధికారులు రైతులకు కొర్రీలు పెడుతున్నారన్నారు. దీంతో రైతులు తమ పత్తిని మద్దతు ధర కంటే తక్కువకే వ్యాపారులకు విక్రయించుకోవాల్సి వస్తోందన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడంలో తప్ప రైతులను ఆదుకోవడంలో శ్రద్ధ చూప డం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ కేంద్రాల్లో రైతులకు అన్యా యం జరుగకుండా కొనుగోళ్లు జరిగేలా చూడాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు కం దుకూరి సతీశ్, లావుడ్య వెర్సీనాయక్, కొండల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పోతారం(ఎస్)లో కొనుగోలు కేంద్రంలో పత్తిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రాథమిక పాఠశాలలను మూసి వేయడం తగదు

చిన్నకోడూర్, నవంబర్ 5 : రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ సమగ్ర సర్వే కోసం ప్రాథమిక పాఠశాలలను మధ్యాహ్నం పూట మూసివేయడం తగదని టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నకోడూరు మండలంలోని పెద్దకోడూరు, చిన్నకోడూర్, చంద్లాపూర్, రామంచ, విఠలాపూర్, అల్లిపూర్ తదితర పాఠశాలల్లో సభ్యత్వ, సమస్యల సేకరణ చేపట్టారు. విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి శివాజీ, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్, దేవరుషి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చెన్నకేశవులు, శ్రీనివాస్ రెడ్డి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

ఆర్థిక సాయం

మిరుదొడ్డి, నవంబర్ 5 : మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌లో ఇటీవల ఆరేటి బాలయ్య మృతి చెందాడు. మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు తోట కమలాకర్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నాయకుడు కాస కిష్టయ్య రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ తుమ